





# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

సోమవారం 2 జూన్ 2025 పేజీలు 9

### కాంగ్రెస్ ప్రభుత్వాల హయంలోనే నిరుపేదలందరికి

# ఇందిరమ్మ ఇండ్లు

★నందిగామ మండలంలోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



నందిగామ, మేజర్‌న్యూస్ (జూన్ 01): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు మొదలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం వరకు ఇండ్లులేని నిరుపేదలకు ఇండ్లు మంజూరుచేసిన ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వాలదేనని షాద్‌నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామిల మేరకు అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ఆయన వివరించారు. నందిగామ మండలం చేగూరు, వెంకమ్మగూడ గ్రామాల్లో ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిధిగా హాజరుకాగా ఆయనకు లబ్ధిదారులు, గ్రామాల మహిళలు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెంకమ్మగూడ, చేగూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఆయన స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్ధిదారులంతా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకొని ప్రభుత్వం ఇంటి నిర్మాణ పురోగతిని బట్టి చెల్లించే 5లక్షల రూపాయల బిల్లులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ రాజేశ్వర్, మాజీ ఎంపిపిలు ప్రియాంక గౌడ్, శివశంకర్ గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కొమ్ము కృష్ణ, కుమార్‌గౌడ్, చంద్రపాల్ రెడ్డి,పసుల బుచ్చయ్య, కావలి కృష్ణ, జటావత్ రాజు నాయక్, అంబటి ప్రభాకర్, బుయ్యని వీరేందర్ ,మంకాల శ్రీశైలం, గుండాల వేణు ,చేగూరు శేఖర్, మల్లపురం యాదయ్య, శ్రీనివాస్ గౌడ్, అశోక్, మహబూబ్, అన్వర్ భాష, సీతారాం, నీరటి రవీందర్, బిచ్య, లక్ష్మణ్ నాయక్, వెంకటేష్ నాయక్, చిలకమర్రి నర్సింహులు, జట్ట శ్రీశైలం పాల్గొన్నారు.

## ఇటుకలతో దాడి - గణేష్‌కు తీవ్ర గాయాలు

- వాహనంపై అసభ్య వ్యాఖ్యలు, ప్రాణహానికర బెదిరింపులు - కాలనీలో ఉద్రిక్తత
- బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన కీసర పోలీసులు





**కీసర,మేజర్ న్యూస్ జూన్ 1:**వాహనంపై మచ్చులు వేస్తూ, అసభ్య పదాలు రాసి, ప్రశ్నించిన బాధితుడిపై ఇటుకలతో దాడి చేసిన ఘోర ఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. తీవ్రంగా గాయపడిన బాధితుడు కర్రె గణేష్ (39) ను చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు ఘట్‌కేసర్ లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం గణేష్‌కు తీవ్ర గాయాల నేపథ్యంలో ప్రభుత్వ వైద్యులు చికిత్స అందిస్తున్నారు. కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిగతా 3లో

### గ్రామాలలోని బెల్ట్ షాపులలో

# మద్యం జోరు

**-బార్లను తలపిస్తున్న బెల్టు షాపులు -పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు**




**చౌడాపూర్,మేజర్ న్యూస్ (జూన్ 01 ):** ఆయా గ్రామాల్లో,ప్రధాన రోడ్ల వెంబడి ఏర్పాటు చేసిన బెల్టు షాపులలో మద్యం అమ్మ కాలు జోరుగా కొనసా గుతు న్నాయి.బెల్ట్ షాపుల వ్యక్తులు ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతి పొందినట్టు, సిట్టింగ్ ఏర్పాటు చేయడంతో బెల్టు దుకాణాల వద్ద నిత్యం గొడవలకు దారి తీస్తూ చుట్టుపక్కల ఉన్న ఇండ్ల జనావాసాల ప్రజలు ఇబ్బందులకు గురవు తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మిగతా 3లో




### గంట సేపు వ్యాయామం..

## నూరేళ్ల నిండు జీవితం

- గుండెపోటుకు కారణమవుతున్న ఊబకాయం
- యోగ, వ్యాయామం చేస్తేనే ఆరోగ్యం పదిలం
- రెప్పపాటులో కుప్పకూలుతున్న మనుషులు
- మన ఆరోగ్యం.. మన చేతుల్లోనే..

మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 1) : వివరాలు 3లో



# కాంగ్రెస్ పాలనలో పేదోడికి సొంతిల్లు

**-ముడిమ్యాలలో 18 మంది లబ్దిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ -ఎమ్మెల్యే కాలే యాదయ్య**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూన్1) : కాంగ్రెస్ పాలనలో పేదోడి సొంతింటి కల సాకారమవుతుందని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల పరిధి లోని ముడిమ్యాల గ్రామంలో మంజూరైన 18 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను ఆదివారం ఎమ్మెల్యే ముడి మ్యాల సహకారం సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్ రెడ్డితో కలిసి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... మిగతా 2లో

# గుడిసెలు లేని గ్రామంగా కొల్కులపల్లిని తీర్చిదిద్దుతాం

- ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో గ్రామానికి మొదటివిడతగా 39 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- తొందరలోనే రెండో విడతగా మరో 40 ఇండ్లు మంజూరుకు కృషిచేస్తున్నాం
- లబ్ధిదారులంతా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఇండ్లు నిర్మించుకోవాలి
- ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 01): గుడిసెలు లేని గ్రామంగా కొల్కులపల్లిని తీర్చిదిద్దేందుకు శాయశక్తులా కృషిచేస్తున్నట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అసంబ్లి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామి మేరకు ఇండ్లులేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేస్తున్నదని, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కొల్కులపల్లి గ్రామానికి మొదటివిడతగా 39 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా తొందరలోనే రెండో విడతగా మరో 40 ఇండ్లు మంజూరుకు కృషిచేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈమేరకు మొదటి విడతగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు, గ్రామస్థులతో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా లబ్ధిదారులంతా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకే ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. కొల్కులపల్లి గ్రామ నిరుపేదల ఇబ్బందులను ఎమ్మెల్యే కసిరెడ్డికి విన్నపించిన వెంటనే సానుకూలంగా స్పందిస్తూ నిధులు మంజూరుచేస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వివరించారు. మొదటి, రెండో విడతల్లో తమ గ్రామానికి సుమారు 80 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకావడంతో పూరిగుడిసెలు లేని గ్రామంగా కొల్కులపల్లి జిల్లాలోనే ప్రథమస్థానంలో నిలుస్తుందని బికెఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## చెక్కులను బాధితుల ఇంటి దగ్గర అందజేయాలని ఎమ్మెల్యే నాయకులకు సూచించారు

బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 01): సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ను బాధితులైన ఇంటి దగ్గరే అందజేయాలని పలువురు నాయకులకు స్థానిక ఎమ్మెల్యే సూచించారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో మంజూరైన సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఇవ్వాలని చెప్పి ఆయ మండలాల కార్పొరేషన్లు మున్సిపల్ నాయకులకు మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఎంసి కో ఆప్షన్ సభ్యులు రఘునందు చారి, సీనియర్ నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, సహకార బ్యాంకు డైరెక్ట్ చిగురింత శ్రీరామ్ రెడ్డి, తిమ్మిని గిరీష్, శ్రీనివాస్ రెడ్డి, కొప్పుల రాజు, ప్రజాప్రతినిధులు పిఏసిఎస్ చైర్మన్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మాజీ సర్పంచులు భారత రాష్ట్ర సమితి పార్టీ మండల కార్పొరేషన్ డివిజన్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాపోటీలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

### చేగూర్‌లో సిపిఎల్-11 క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



నందిగామ, మేజర్‌న్యూస్ (జూన్ 01): క్రీడాపోటీలు జాతీయ సమైఖ్యత, స్నేహభావం పెంపుకు ఎంతగానో దోహదం చేస్తాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. గ్రామీణ క్రీడాకారులంతా తమలోని ప్రతిభాపాతవాలను చాటి జాతీయ , అంతర్జాతీయస్థాయిల్లో రాణించాలని ఆయన కోరారు. నందిగామ మండలం చేగూర్ గ్రామంలో మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్ సుమారు 3లక్షల 50వేల రూపాయల సొంత నిధులతో ఏర్పాటుచేసిన సిపిఎల్ -11 క్రికెట్ టోర్నమెంట్‌కు ఆదివారం నిర్వహించిన ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరై టోర్నమెంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన కొద్దిసేపు క్రికెట్ ఆడి అందరిని ఉత్తేజపర్చారు. టోర్నమెంట్‌కు విచ్చేసిన ఎమ్మెల్యేను మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపితో పాటు మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, టోర్నమెంట్ క్రీడాకారులు, స్థానికులు పాల్గొన్నారు.

## టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 01): తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటి కార్యదర్శి, మాడ్గుల మాజీ ఎంపిపి సూధిని రాంరెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించినట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని శరత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా హైద్రాబాద్‌లోని ఎస్.ఆర్.ఆర్ నివాసంలో నిర్వహించిన కార్యక్రమానికి మాడ్గుల మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, మాజీ సర్పంచ్‌లు కాట్ల యాదయ్యగౌడ్, గ్యార నర్సింహ్మ, ఆమనగంటి రాంరెడ్డి, కాంగ్రెస్ నేతలు పులికంటి లక్ష్మయ్య, పద్మనాభరెడ్డి, మొగిల్ల చిన్నికృష్ణ తదితరులు హాజరై టిపిసిసి కార్యదర్శిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారని శరత్‌రెడ్డి వివరించారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, సూధిని అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎస్ఆర్ఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు శరత్‌రెడ్డి పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో పేదోడికి సొంతిల్లు



**మొదటిపేజీ తరువాయి...** కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలందరూ సంతోషంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యమన్నారు. పేదలు మూడుపూటలా కడుపునిండా తినాలనే ఉద్దేశ్యంతో తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవాడికి సన్నబియ్యం అందిస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిప హామీలను ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారులు 66 గజాల్లో ఇల్లు నిర్మించుకోవాలన్నారు. కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి ఇంటికల సాకారమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబరు చింపుల సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల, గుండాల సహకారం సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, నక్క బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండుయాదవ్, ముడిమ్యాల సహకారం సంఘం ఉపాధ్యక్షులు ఎర్రమల్లేష్, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు మలిపెద్ది వెంకటేశంగుప్తా, పడాల ప్రభాకర్, రెడ్డిశెట్టి మదుసూదన్‌గుప్తా, జహంగీర్, రాంచంద్రయ్యగౌడ్, నాయకులు కృష్ణారెడ్డి, వాజీద్, శ్రీనివాస్‌రెడ్డి, జంగారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## 100 రోజుల కార్యాచరణకు సిద్ధం...

మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 1): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సిఎమ్‌డిఏ ఉత్తర్వులు అనుసరించి నేటి నుండి 09.09.2025 వరకు 100 రోజుల పాటు అన్ని పురపాలక సంఘాలతో చేపట్టవలసిన కార్యాచరణను గూర్చి నేడు ఉదయం 7.30 నిమిషాలకు పంచవటి కాలనీ నుండి మర్రిచెట్టు వరకు ప్రజలకు అవగాహన నిమిత్తం ర్యాలి నిర్వహిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పురపాలక ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌రావు చేతుల మీదుగా పతాక ఆవిష్కరణ జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు పాల్గొనాలని కొరారు.

## ఎమ్మెల్యేని కలిసిన జితేందర్



మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 1): రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ని మణికొండ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్, కార్యనిర్వాహ క అధ్యక్షులు కిరణ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, మైనారిటి అధ్యక్షులు షేక్ హాజీ మర్యాదపూర్వకంగా కలిసి మున్సిపల్ లోని పలు సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురై పాడి ఆవు మృతి



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 01): విద్యుత్ షాక్ తగిలి పాడి ఆవు మృతిచెందిన ఘటన ఫరూఖ్‌నగర్ మండలం లింగారెడ్డిగూడ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. లింగారెడ్డిగూడ గ్రామానికి చెందిన ఆగుల నర్సింలు అలియాస్ బక్కని నర్సింలుకు చెందిన పాడి ఆవు గ్రామంలో గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలడంతో షాక్‌కు గుఉరై మృత్యువాత పడింది. చనిపోయిన ఆవు విలువ సుమారుగా రూ.60 వేల వరకు ఉంటుంద ని, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ బద్రతా వలయం లేకపోవడంతోనే ఆవు మృతిచెందినట్లు రైతు వాపోతున్నాడు. ప్రభుత్వం తనను ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నాడు.

# గంట సేపు వ్యాయామం.. నూరేళ్ల నిండు జీవితం

- గుండెపోటుకు కారణమవుతున్న ఊబకాయం
- యోగ, వ్యాయామం చేస్తేనే ఆరోగ్యం పదిలం
- రెప్పపాటులో కుప్పకూలుతున్న మనుషులు
- మన ఆరోగ్యం.. మన చేతుల్లోనే..

**మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 1) :** మనిషి బ్రతకటానికి డబ్బులు కావాలి.. పిల్లల చదువులకు పైసలు సంపాదించాలి.. ఆడపిల్ల పెళ్లికి కట్నం వెనుకేయాలి.. ఈ ఆలోచనలే మనిషిని అను నిత్యం వెంటాడుతుంటాయి. ఒక్క రోజు పనికి పోకున్నా జీతం కట్ చేస్తారు అంటూ ప్రతి ఒక్కరూ ఉదయం లేచిన గడియ నుంచి రాత్రి పడుకునే వరకు బుర్రలో ఆలోచనలు చక్కర్లు కొడుతూనే ఉంటాయి. అందుకే డబ్బున్న మారాజు నుంచి కటిక పేదవాడి వరకు డబ్బు సంపాదనే ధ్యేయంగా తమ ఆరోగ్యాలను సైతం లెక్క చేయకుండా మానసికంగా శారీరకంగా చెమటోడుస్తూతునే ఉంటారు. ఈ క్రమంలోనే ప్రతి రోజు పనికి వెళ్లామా... సాయంత్రం ఇంటికొచ్చామా అన్నది లేనిది తిని పండుకున్నామా..? అనే కాలచక్రములో జీవితాన్ని గడిపేస్తున్నారు. వచ్చే జీతాన్ని పైసా పైసా కూడబెడుతూ పోగు చేసే పనిలో పడుతున్నారు.

ఇది నిత్య జీవితంలో ప్రతి వ్యక్తి చేసే ప్రక్రియ ఇంత వరకు బాగానే ఉన్నా... మనిషి ఆశలు.. కలలు నిజం కావాలంటే శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే సాధ్యమవుతుంది. కానీ నేటి ప్రపంచంలో అర నిమిషములోనే అప్పటి వరకు ఆరోగ్యంగా ఉండే వారే హఠాత్తుగా కుప్పకూలుతున్నారు. కళ్ల ముందే నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఏమైందని ముట్టుకునే లోపే పంచ ప్రాణాలు హరీ అంటున్నాయి. అయినా సరే మనుషుల్లో ఆరోగ్యాల పట్ల అశ్రద్ధ వహిస్తున్నారనే విషయాలు జాతీయ సర్వేలలో వెల్లడవుతున్నాయి. కొంత మంది శారీరకంగా శ్రమించి సరియైన ఆహారాన్ని తీసుకోకపోవడం ఒక కారణమైతే.. మరికొందరు మానసిక రుగ్మతులకు లోనై ఆలోచనలతో నిరసించిపోతున్నారు. తినే ఆహారంపైన నోటికి కళ్ళెం వేయక.. కొందరైతే





శనివారం సాయంత్రం గుండెపోటుతో మరణించిన పలు న్యూస్ పేపర్ల ఏజెంట్ గౌడుగు నాగేష్

అమాంతం లావవుతూ ఊబకాయులుగా మారుతున్నారు. మరికొందరైతే గుండెపోటుతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. జబ్బులొస్తే హాస్పటల్ కు వెళ్ళామా.. మందులు మింగుతున్నామా.. అనే ధ్యాసే తప్ప మరో ఆలోచన లేకుండా పోయింది. వీటన్నిటికీ విరుగుడు వ్యాయామం, యోగా అంటూ నిత్యం అందరూ చెబుతున్న రోజుకు ఒక గంట వ్యాయామం చేసేందుకు మాత్రం ముందుకు రాకపోవడం శోచనీయం. డబ్బులు సంపాదించి కూడబెట్టుకున్నా వారు.. డబ్బులు సంపాదిస్తున్న వారు.. డబ్బే పరమావదని భావిస్తున్నారే తప్ప.. ఆరోగ్యంగా ఉంటేనే అనుకున్నవన్నీ నిజమవుతాయని ఆలోచించకపోవడం బాధాకరంగానే భావించొచ్చు.

### ఒక గంట సమయం వ్యాయామం చేస్తే చాలు :

రోజులో ఎన్ని పనులు ఉన్నా ఒక గంట ఉదయమో... సాయంత్రమో ఏదో ఒక సమయంలో వ్యాయామానికి.. కాలి నడకకు సమయం కేటాయిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చు. చాలా మంది ఒక గంట సమయం కూడా కేటాయించలేకపోవడం శోచనీయం. ప్రస్తుతం పనికి, ఇంటికి పరిమితమవ్వడం వల్ల శారీరక వ్యాయామం లేక ఊబకాయంతో పెరిగిపోతున్నారంటూ జాతీయ సర్వేలు వెల్లడిస్తున్నాయి. తినే ఆహారంలో అధిక శాతం జంక్ ఫుడ్ ను తీసుకుంటుండంతో కొలెస్ట్రాల్ పెరిగి గుండెపోటుకు దారి తీస్తున్నాయి. వీటన్నింటికీ చెక్ పెట్టాలంటే ప్రతిఒక్కరూ కాలి నడక.. వ్యాయామం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతం వ్యాయామశాలలు... యోగా కేంద్రాలు అందుబాటులో ఉన్నప్పటికీ మనిషిని నిర్లక్ష్యమనే భూతం వెంటాడటం వల్ల ఇంటి నుంచి బయటకు కాలు పెట్టలేకపోతున్నారు. కనీసం ఇంటిలోనైనా తమ పని తాము చేసుకుంటూ ఇంటిలోని దాబామెట్లను ఎక్కి దిగడం.. చిన్న చిన్న బరువులను మోయడానికి సైతం బద్దకిస్తున్నారు. ఇవన్ని అనారోగ్యానికి ఆయుధాలుగా మారుతున్నాయనే చెప్పొచ్చు.

### సెల్ ఫోన్ కు కేటాయించే సమయంలో ఒక గంట :

బయట నుంచి పని చేసి ఇంటికి రాగానే కనీసం మంచినీళ్లును కూడా ముట్టుకోకుండా సెల్ ఫోన్లు పట్టుకొని వాట్సాప్ లు... ఫేస్ బుక్ లని.. యూట్యూబ్ లంటూ గంటల సమయాన్ని కేటాయిస్తున్నారు. ఈ సెల్ ఫోన్ లకు గంటల తరబడి సమయాన్ని కేటాయించే ప్రజలు ఒక గంట మన ఆరోగ్యం కోసం కేటాయిస్తే.. జీవితం ఎంతో ఆరోగ్యకరంగా ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు. సెల్ ఫోన్లను గంటల తరబడి చూడటం వల్ల కంటి చూపుపై



ప్రభావం పడుతున్న... రేడియేషన్ సమస్యలు తలెత్తుతున్న... పట్టించుకోక పోవడం అనారోగ్యాలకు మరో కారణమని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చిన్న పిల్లలు అన్నం తినడం లేదని.. హోం వర్క్ రాయడం లేదని మారం చేస్తున్న తరుణంలో తల్లిదండ్రులే చిన్నపిల్లలకు సెల్ ఫోన్ లను చేతికిచ్చి వారిని బానిసలుగా మారుస్తున్నారని సర్వేలలో వెల్లడవుతున్నాయి. చందమామ రావే.. జాబిల్లి రావే అనే రోజులు పోయి యూట్యూబ్ రీల్స్ చూడు.. జోకులు చూడంటూ ఫోన్లను చిన్న పిల్లలకి ఇచ్చి ఆగం చేస్తున్నారు.

దీంతో ఐదేళ్ల పిల్లలకు కళ్లకు అద్దాలు వస్తున్న దుస్థితి. మరి కొందరైతే సెల్ ఫోన్లకు అలవాటు పడి.. అవి దూరమైతే ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు లేకపోలేవు. మరికొందరు పిల్లలు అయితే మానసికంగా కృంగిపోయి ఎప్పుడు ఏం చేస్తారో తెలియని దౌర్భాగ్య స్థితికి చేరుకుంటుంది. ప్రస్తుత సమాజం ఆలోచిద్దాం... ఆచరిద్దాం...

### మనిషికి మానసిక ప్రశాంతత అవసరం

**: డాక్టర్ టి.శ్రీకాంత్ గౌడ్, మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి**



మనిషికి మానసిక ప్రశాంతత చాలా అవసరం. గుండెపోటు లక్షణాలు ఒక వ్యక్తి నుండి మరొకరికి మారుతూ ఉంటాయి. వ్యాధి తీవ్రతను బట్టి లక్షణాలు ఆధారపడి ఉంటాయి. తీవ్రమైన ఛాతీ నొప్పి ఉంటుంది. దీని వలన చేతులు, మెడ, దవడలతో పాటు వాంతులు, గుండెల్లో మంట, అజీర్ణం మరియు కడుపు నొప్పి వంటి భావన చలితో చెమట, అలసట ఆకస్మిక తలతిరుగుడు వంటి లక్షణాలు గుండెపోటు వచ్చే వారిలో ఈ లక్షణాలు కనిపిస్తాయి.

---

## గ్రామాలలోని బెల్ట్ షాపులలో మద్యం జోరు

*మొదటిపేజీ తరువాయి...* ప్రభుత్వం ఎక్సైజ్ అధికారులకు ఇచ్చిన లక్ష్యం పూర్తి చేసేందుకు బెల్టు దుకాణాల్లో,దాబాల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయి.స్వయంగా గ్రామాలలో బెల్ట్ షాపులను,కల్లు దుకాణాలను అధికారులే ప్రోత్సహిసు న్నట్లు సమాచారం. ప్రభుత్వానికి ఆదాయం పెంచేందుకు ఎక్కడ కూడా తనిఖీలు కేసులు నమోదు చేయడం లేదనే వార్తలు బలంగా వినిపిస్తున్నాయి.గత ఏడాది నుంచి బెల్టు దుకాణాల్లో,దాబాల్లో,కల్లు దుకాణా ల్లో తనిఖీలు చేసి కేసులు నమోదు చేసిన దాఖాలలు చౌడాపూర్ మండల కేంద్రంలో ఎక్కడ కనిపించ లేవు.బెల్టు షాపులలో వారి ఇష్టానుసారంగా ఒక్కో బీరు బాటిల్లపై,కోటర్ సీసాలపై 20 నుంచి 30 వసూలు చేసుకుంటూ పేద ప్రజలను మత్తుకు బానిసలను చేస్తు కాయ కష్టం చేసుకున్న ఆ డబ్బులు బెల్ట్ షాపులు వారే తీసుకోవడం వల్ల ఇండ్లలో నిత్యం గొడవలు జరుగుతు ఇబ్బందులు పడుతున్నామని ఆయా గ్రామా మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చౌడాపూర్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో 2 నుంచి 5 వరకు బెల్టుషాపులు నడుస్తున్నాయి.అంతేకాక మండల కేంద్ర పరిధిలో విచ్చలవిడిగా దాబాలు మాదిరిగా బెల్ట్ షాపులు వెలిశాయి.గ్రామాలలోని ప్రజలు ఎక్కువగా బెల్టు దుకాణాల పైనే దృష్టి సారిస్తున్నట్లు సమాచారం.ప్రతి మద్యం దుకాణదారులు,కొన్ని గ్రామాల్లోని బెల్టు దుకాణదారులు మండలంలో ఉన్న వైన్స్ తో సంబంధాలు ఏర్పాటు చేసుకుని మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు. దీంతో గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది.ప్రతి నిత్యం మద్యం లభ్యత కావడంతో సంపాదించిన కూలీ డబ్బులు మొత్తం మద్యానికే ఖర్చు చేస్తూ నిత్యం బెల్టు దుకాణాల వద్ద,దాబాల వద్ద గొడవలకు దారితీస్తున్నాయి. బెల్టుదుకాణాలకు ఆటోల ద్వారా సరఫరా చేస్తున్న ఎక్సైజ్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు.గ్రామాల్లో,ప్రధాన రోడ్డు సమీపాల్లో బెల్టుదుకాణాలు,దాబాలు ఏర్పాటు చేసి దర్జాగా మద్యం విక్రయిస్తున్నారు.ఇష్టానుసారంగా అధిక రేట్లతో మద్యం విక్రయిస్తూ సామాన్యులపై గుదిబండ వేస్తున్నారు.బెల్టుదుకాణాల్లో,దాబాల్లో తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయాల్సిన ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. బెల్టు దుకాణాదారులు,దాబాలు,కల్లు దుకాణ నిర్వాహకుల నుంచి ప్రతినెలా ఎక్సైజ్ అధికారులకు మామూళ్లు అందుతున్నాయని ఆరోపణలున్నాయి.ఏ ఒక్క నెల మామూళ్లు అందని దుకాణం,దాబా ఉంటే వెంటనే దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నారు.పేదలు కూలీనాలి చేసే జనాలు కూలీ డబ్బులు మద్యానికే ఖర్చు చేస్తున్నారని కుటుంబ సభ్యులు వాపోతున్నారు.ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ లో ఉన్న పై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుంటారని వివిధ గ్రామ ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

## ఇటుకలతో దాడి : గణేష్‌కు తీవ్ర గాయాలు



*మొదటిపేజీ తరువాయి...* ఈ దాడి విషయంలో బాధితుడు కీసర పోలీసులకు ఫిర్యాదు చేసిన వివరాల ప్రకారం, కీసర గ్రామంలోని గడి మైసమ్మ గుడి సమీపంలోని వేపచెట్టు కింద పార్క్ చేసి ఉన్న తన వాహనాన్ని కొంతకాలంగా గుర్తు తెలియని వ్యక్తులు మట్టి వేయడం, రాయితో కొట్టడం ద్వారా నష్టం కలిగించారు. జూన్ 1 సాయంత్రం ఆయన వాహనాన్ని పరిశీలిస్తుండగా, బానెట్‌పై అసభ్య పదాలు గీయబడి ఉండటం గమనించారు. విషయాన్ని అక్కడున్న వారిని ప్రశ్నించగా, కుంటోళ్ల సత్యనారాయణ (తండ్రి బాలయ్య) మరియు కుంటోళ్ల తరుణ్ (తండ్రి సత్యనారాయణ) రెచ్చిపోయి గణేష్‌ను బూతులు తిట్టి, “చంపేస్తాం” అంటూ ప్రాణభయకరంగా బెదిరించారు. అనంతరం కుంటోళ్ల తరుణ్ అక్కడే ఉన్న ఇటుకతో గణేష్ తలపై బలంగా కొట్టి గాయపరిచినట్టు ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో తలకు తీవ్ర గాయం అయ్యింది. దాడిలో ఇద్దరూ చేతుల్లో ఉన్న వస్తువులతో కొట్టినట్టు తెలుస్తోంది. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో కీసర పోలీసులు కేసు నమోదు చేసి, ఘటన స్థలాన్ని పరిశీలించారు. పూర్తి వివరాలను సేకరించి దర్యాప్తు ప్రారంభించనునట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై స్థానికంగా కలకలం రేగింది. కాలనీలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.కుట్రపరమైన కోణం కూడా ఉందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. బాధితుడికి న్యాయం జరగాలని, దాడిలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# ఈనెల 3నుండి 17వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు

**– కడ్తాల్ తహసీల్దార్ షేక్ ముంతాజ్**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 01): కడ్తాల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతిలలో ఈనెల 3నుండి 17వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిం చను న్నట్లు కడ్తాల్ తహసీల్ధార్ షేక్ ముంతాజ్ తెలిపారు. రెవెన్యూ అధికారులు, ఉద్యోగులతో కూడిన రెండు బృందాలతో ఏర్పాటు చేయబడే ఈ సదస్సులలో గ్రామాలలో రైతులు ఎదుర్కొంటున్న భూసమస్యలు, రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆమె వెల్లడించారు. తహసీల్ధార్, రికార్డ్ అసిస్టెంట్‌లు, ఎఫ్‌టిఎస్‌లతో కూడిన మొదటి బృందం ఆధ్వర్యంలో ఈనెల 3న మండల పరిధిలోని మక్తమాధారం, 4న వాసుదేవ్‌పూర్, 5న రావిచేడ్, 9న నాగిరెడ్డిగూడ, 10న సాలార్‌పూర్, 11న రాక్‌రాజ్‌గూడ, 16, 17 తేదిలలో కడ్తాల్ మండల కేంద్రంలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్ధార్ తెలిపారు. అదేవిధంగా నాయబ్ తహసీల్ధార్ ఆదిత్యారాజు, జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్లతో కూడిన రెండో బృందం ఆధ్వర్యంలో ఈనెల 3న న్యామతాపూర్, 4న వంపుగూడ, 5న చల్లంపల్లి, 9న చరికొండ, 10న ఏక్‌రాజ్‌గూడ, 11, 12 తేదిలలో ముద్విన్, 13న కర్కల్‌పహాడ్ గ్రామాలతో పాటు మిగిలిన భూసమస్యల పరిష్కారానికి ఈనెల 17వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్ధార్ షేక్ ముంతాజ్ తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకొని పెండింగ్‌లో ఉన్న భూసమస్యలను పరిష్కరించుకోవాలని ఆమె కోరారు. ఈ మేరకు రెవెన్యూ సదస్సుల వివరాలను తహసీల్ధార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# గుడి నిర్మాణానికి అడ్డు వస్తే సంఘటితమై తిప్పకొట్టాలి

**విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు కుమార్ చారి**

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్1): మహేశ్వరం మండలం అమీర్ పేట్ గ్రామం బాలాజీ గార్డెన్ వెంచర్ లోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణానికి కొంత మంది అన్యమతస్తులు అడ్డంకులు సృష్టిస్తున్నారని, మండల పరిధిలో విశ్వకర్మ మనుమయ సంఘ సభ్యులందరు సంఘటితమై అన్య మతస్తుల కుట్రలను తిప్పికొట్టాలని అమీర్ పేట్ విశ్వకర్మ మనుమయ స్వర్ణకార సేవా సంఘం అధ్యక్షుడు వడ్ల కుమారాచారి,పిలుపు నిచ్చారు. ఆదివారం వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం. విశ్వకర్మ విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విశ్వకర్మల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమీర్ పేట్ సర్వేనెంబర్ 15,19,2425 26,27 1 నుండి 34,36 లో ఏర్పడిన వెంచర్ల 10శాతం భూమి గ్రామ పంచాయతీకి ఇవ్వగా ఆ స్థలంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయనిర్మాణం కోసం గ్రామ సభలో తీర్మాణాం చేసి భూమిని తమ సంఘానికి అప్పగించటం జరిగిందని వివరించారు. ఇదే స్థలంలో తమ పూర్వుల కాలంనుండి చిన్నగుడి ఉండగా గ్రామపంచా యతీ అనుమతితో సంవత్సరం క్రితం గుడిని కొత్తగా నిర్మించామని అన్నారు, బాలాజీ గార్డెన్ వెంచర్ లో ప్లాట్లు కొనుగోలు చేసిన కొంతమంది అన్య మతస్తులు ఉద్దేశ పూర్వకంగా అడ్డంకులు సృష్టిస్తున్న విషయాన్ని గ్రామస్తులు అందరు గమనించి



తమకు అండగా నిలిచారని గుర్తు చేశారు.ఆలయ విస్తరణతో పాటు ఆలయ పరిసర ప్రాంతాల్ని అభివృద్ధి చేయడానికి మండల ప్రజలు, ప్రజాప్రతినిధులందరు అండగా నిలువాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ మనమయ సంఘత నాయకులు పసునూరి వెంకటేష్ చారి కమ్మరి శేఖర్,వడ్ల అంజచెయులు ఆలయ కమిటి అధ్యక్షులు పసునూరి కన కా చారి, వడ్ల మల్లేష్ చారి. కమ్మరి మహేష్ చారి అవుసలి రాజు. గ్రామ పెద్దలు బస్వ శ్రీశైలంగాడ్ ,ఆవుల రఘుపతి, తిరుపతి ,మంచినీళ్ల శ్రీని వాస్ రాజు. నవీన్ కుమార్ రాజ్ కుమార్, సంఘం సభ్యులు తదితరులు పాల్గున్నారు.

# ఖుషి చిల్డ్రన్ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా రెడ్డి






బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 01): బాలాపూర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఖుషి చిల్డ్రన్ హాస్పిటల్ ను స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ ఎక్స్ రోడ్డు హెచ్డిఎఫ్సి యూనియన్ బ్యాంక్ బాలాపూర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఖుషి చిల్డ్రన్ హాస్పిటల్ ను ఆదివారం మాజీ మంత్రి శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యజమాన్యానికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రాంతంలో చుట్టుపక్కల ఉన్న కాలనీలో వికర్ సెక్షన్ కాలనీలు ఎక్కువగా ఉండటంతో ఇక్కడున్న చిల్డ్రన్ కు హాస్పిటల్ అందుబాటులో ఉండడం చాలా మంచిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు భూపాల్ రెడ్డి, సుద్దాల లావణ్య బీరప్ప, బొక్క రాజేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, రాజ్ కుమార్, శీను నాయక్,భూపేష్ గౌడ్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, షేర్ రామాన్, మహిళా అధ్యక్షురాలు సునీత, నవీన్, కార్యకర్తలు అభిమానులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సుద్ధపల్లిలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

★టోర్నమెంట్‌ను ప్రారంభించి క్రీడాకారులను అభినందించిన

బిఆర్ఎస్ గ్రామాధ్యక్షులు శివకుమార్‌గౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 01): మాడ్గుల మండలం సుద్ధపల్లి గ్రామంలో ఆదివారం ప్రీమియర్‌లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. బిఆర్ఎస్ గ్రామాధ్యక్షులు కొప్పుల శివకుమార్‌గౌడ్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, స్థానిక నాయకులు పందుల మహేష్ గౌడ్, పందుల సురేష్, కొప్పుల శ్రీరాములు గౌడ్, కొప్పుల మహేష్,, మాజీ గ్రామ కోఆప్షన్ సభ్యులు తెరటిపల్లి గురునాథంల సహకారంతో ఏర్పాటుచేసిన ఈ టోర్నమెంట్‌ను బిఆర్ఎస్ గ్రామాధ్యక్షులు కొప్పుల శివకుమార్‌గౌడ్ లాంఛనంగా ప్రారంభించి క్రీడాకారులను అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడురోజుల పాటు కొనసాగే ఈ టోర్నమెంట్ విజేతలకు ముగింపు రోజున బహుమతుల ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గ్యార వెంకటయ్య, బిఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షులు పందుల శ్రీకాంత్‌గౌడ్, కొప్పుల సైదులు క్రికెట్ జట్ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి దైవభక్తి ఉండాలి

**–ముడిమ్యాల సోసైటీ చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి**

**–ఆలయ అభివృద్ధికి రూ. లక్ష 51వేల విరాళం**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూన్1) ః ప్రతి ఒక్కరికి దైవభక్తి ఉండాలని ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయు స్వామి ఆలయ అభివృద్ధికి రూ. లక్ష 51వేల విరాళం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆలయ నిర్మాణాలు ప్రజలందరి భాగస్వామ్యంతో నిర్మించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరికి దేశభక్తితోపాటు దైవభక్తి కూడా ఉండాలన్నారు. తంగడపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందించడం పూర్వజన్మ సుకృతమని, ప్రతి ఒక్కరు ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. ఆలయ నిర్మాణంకు విరాళం అందించిన దాత గోనె ప్రతాప్‌రెడ్డిని పూజారి శేషాద్రి, కమిటీ సభ్యులు సత్తయ్యగౌడ్ శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండుయాదవ్, గ్రామస్తులు చంద్రయ్యగౌడ్, గోపాల్‌రెడ్డి, నవాజ్‌రెడ్డి, మల్లారెడ్డి, జనార్దన్‌రెడ్డి, యాదయ్యగౌడ్, రవీందర్‌రెడ్డి, గొంగుపల్లి రాఘవేందర్, రమేష్, రాజు, రామయ్య, చంద్రయ్య, శ్రీకాంత్‌రెడ్డి, మహేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి చేయాలి

**సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 01) మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అని సీఐటియు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ అన్నారు. ఆదివారం మండలంలోని రాచులూరు గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... పంచాయతీ కార్మికులు మల్టీపర్పస్ విధానంతో ప్రతి ఒక్కరికి 9500 రూపాయలను చెల్లిస్తుందని, కాని అందులో 7 వేల రూపాయలు మాత్రమే అందుతున్నాయన్నారు.మిగితా డబ్బులు ఆ విధానం లేని గ్రామ పంచాయతీ కార్మికులకు చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. ఉదయం నుండి సాయంత్రం అనేక రకాల చెత్తచెదారం ఎత్తి అనారోగ్యాలకు పాలవుతున్నారని అన్నారు. ప్రమాదంలో గాయపడిన కార్మికులకు ప్రభుత్వ నుండి ఉటువంటి సహాయం లేకపోవడం వారి జీవితాలు, కుటుంబాలపై బారం పడుతుందని ఆవేదన చెందారు. ప్రభుత్వం వారి కష్టాన్ని గుర్తిం 26 వేతనం , ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు.

# దళితులపై వివక్ష చూపిన అగ్రకుల వారిని వెంటనే అరెస్టు చేయాలి



**▸▸ దళితుని పెండ్లి భరత్ ఊరేగింపు అడ్డుకొని,దళితులపై దాడి చేసిన అగ్రకుల పెత్తందార్లను వెంటనే అరెస్ట్ చెయ్యాలి ▸▸ ప్రజా సంఘులా నాయకుల డిమాండ్**

**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ జూన్ 1 :-** తాండూర్ మండలం,బెల్కటూరు గ్రామానికి చెందిన దళిత యువకుడు వినయ్ కుమార్ మే నెల 18 న వివాహం చేసుకొని అదే రోజు భారత్ ఊరేగింపు చేస్తున్న సందర్భంలో దళిత పెళ్లి కుమారుని పెండ్లి భరత్ ఊరేగింపు అడ్డుకొని, దళితులపై దాడి చేసిన ఘటనపై పై ఆదివారం బెల్కటూరు గ్రామాన్ని వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, ఎస్సి ఎస్టీ,బిసి, మైనారిటీ హక్కుల పోరాట సంఘం, ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ పూలే సంఘం నాయకుల బృందం వెళ్లి బాధితుల పరామర్శించి వాస్తవాలు తెలుసుకోవడం జరిగింది.దళిత పెళ్లి కుమారుని పెండ్లి భరత్ ఊరేగింపు అడ్డుకొని, దళితులపై దాడి చేసిన అగ్రకుల పెత్తందార్లను వెంటనే అరెస్ట్ చెయ్యాలని సంఘం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. వెంకటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే. శ్రీనివాస్, బుస్స చంద్రయ్య, కొత్తూరు చెంద్ర య్య మాట్లాడుతూ...

బెల్కటూర్ గ్రామంలో మే 18న దళిత కులానికి చెందిన నవీన్ కుమార్ వివాహం జరిగింది. అదే రోజు రాత్రి 9-00 గం సమయంలో ఆ గ్రామంలోని హనుమాన్ టెంపుల్ నుంచి పెళ్లి భరత్ ఊరేగింపు తీస్తున్న సమయంలో అదే గ్రామాన్నికి చెందిన కొంత మంది అగ్రకుల పెత్తందార్లు పెళ్లి భరత్ అడ్డగించి తక్కువ కులానికి చెందిన మీరు మా అగ్రకుల వాడాలో భరత్ తీస్తారా అని భారత్ ను అడ్డుకోని, కులం పేరుతో దూషించి, దాడి చేసిన అగ్రకుల దూరహంకారుల ను నశించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాలు nayakulu డిమాండ్ చేశారు.దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సం౹౹వ రాలు అవుతున్న, మెరిసిపోతు న్న తెలంగాణ అని రేవంత్ రెడ్డి ఇంకో వైపు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో, ప్రత్యేకంగా మన గౌరవ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గడ్డం ప్రసాద్ పుట్టిన సొంత గ్రామంలో దళితులు వివాహం భరత్ ఊరేగింపు చేసుకొని దురదృష్టం ఉంది. దళితులకు రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 14 ప్రకారం,సమానత్వం,17 ప్రకారం కువివక్ష నిషేద్ధాం, 21ప్రకారం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛ, జీవించే హక్కులను అగ్రకుల పెత్తందార్లు కాలారాస్తున్న పేర్కొన్నారు ప్రభుత్వం, పోలీస్ అధికారులు పట్టించుకోక పోవడం విడ్డురం అన్నారు. ఘటన జరిగి 12 రోజులు గడుస్తున్నా నేటికీ ఆ గ్రామాన్ని డీఎస్పి, సబ్ కలెక్టర్ సందర్శించక పోవడంపై అధికారులపై పలు అనుమానాలకు తావు ఇస్తుందన్నారు.ఆ గ్రామంలో దళితులకు నేటికీ దేవాలయ ప్రవేశం లేదు. ఆ గ్రామం లో కులవివక్ష, అంటరానితనం, దళితులపై దాడులు, దౌర్జన్యం నిరంతరం కొనసాగుతున్న ఆ దళితులు ఎన్నిసార్లు సంబందిత అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఎస్పి గ్రామాన్ని వెంటనే సందర్శించి బాధితులను పరామర్శించి దళితులను దేవాలయం ప్రవేశం కల్పించి, నిందితులను వెంటనే అరెస్ట్ చెయ్యాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. లేని ఎడల దళిత, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు జె నరేష్,మానెప్ప, వెంకటేష్,గ్రామ యువకులు వినయ్ కుమార్ జె వెంకటేష్, నవీన్ కుమార్, ఎం అశోక్,ఎం నవీన్ కుమార్, జి మధు ఎం మహేష్ ఏం బిచ్చప్ప సైదులు పాల్గొన్నారు.

# ప్రతాప్ సింగారంలో అర్హులైన వారికే డబుల్ బెడ్ రూమ్



డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద రోడ్డుపై బయటాయించి నిరసన తెలుపుతున్న దృశ్యం.

**▸▸ ఇండ్లు కేటాయించాలని మహిళల ఆంధోళన**

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 01) :** పోచారం మున్సిపాలిటీ పరిధి ప్రతాప్ సింగారంలో స్థానికుల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన స్థానికులకే కేటాయించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ వంగూరి శివ శంకర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు ఆంధోళన చేపట్టారు. గతంలో స్థానికుల కోసం నిర్మించిన 90 ఇండ్లను మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి తన అనుచరులకు, పార్టీ కార్యకర్తలకు, అనర్హులకు కేటాయించనట్లు, ఇట్టి ఇండ్లలో త్వరలో లబ్దిదారులు గృహ ప్రవేశం చేయించనున్నట్లు తెలియడంతో గత రెండు మూడు రోజులుగా గ్రామంలో రెండు వర్గాలుగా చీలిపోయి పోటా పోటీగా ఆంధోళనలు చేపడుతున్నారు. ఆదివారం మాజీ సర్పంచ్ శివశంకర్ ఆధ్వర్యంలో మహిళలు, పెద్ద ఎత్తున తరలివచ్చి అంబేద్కర్ కూడలి వద్ద రోడ్డుపై బయటాయించి నిరసన తెలిపారు.

ఈ మేరకు మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి మహిళలకు మద్దతుగా అంబేద్కర్ చౌరస్తా నుండి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వరకు ర్యాలీగా వెళ్ళి అక్కడ రోడ్డుపై బయటాయించి పెద్ద ఎత్తున నినాధాలు చేశారు. ఈ మేరకు మాజీ ఎంపిపి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ 90 మంది పేరుతో వచ్చిన లబ్దిదారుల లిస్టు ఫైనల్ చేశారా లేదా అనేది అధికారులు ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ఏకపక్షంగా ఎలాంటి విచారణ లేకుండా అధికారులు లిస్టు ఎలా తయారు చేస్తారని, అర్హులైన వారికి మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు. అంతకు ముందు మాజీ సర్పంచ్ శివశంకర్ మాట్లాడుతూ 90 మంది పేరుతో వచ్చి డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులలో ఎక్కువ మంది అనర్హులే ఉన్నారని, పార్టీలకు అతితంగా అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరారు. మేడిపల్లి సిఐ గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపిన నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం..

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి సత్యనారాయణ**



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 01):
సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని కాంగ్రెస్ పార్టీ సినీ నాయకులు గొల్ల సత్యనారాయణ అన్నారు. ఆదివారం జర్నలిస్టుల యూనియన్ మండల ఉపాధ్యక్షులుగా ఎన్నికైన రిపోర్టర్ రమేష్ ను భజన మండలి ఆధ్వర్యంలో శాల తో సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామానికి మంచి పేరు తీస్తూ. ఇంకా ఉన్నత స్థానాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు పోలపల్లి రాములు, నక్క అనంత రాములు, బైరం మొగులయ్య, వెంకటయ్య, వెంకటయ్య, శ్రీశైలం, శ్రీనివాస్, కిష్టయ్య, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 01):**
పూర్వపు విద్యార్థుల సమ్మేళనం లో భాగంగా ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ లో,1999-2000 సంవత్సరంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వపు విద్యార్థులు ఆదివారం ఒకే చోట కూడి ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 25 సంవత్సరాల తర్వాత మళ్లీ కలుసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో, పూర్వపు విద్యార్థులు సీసీ వెంకటయ్య, వెంకట్ రాములు, ఉపాధ్యాయ బృందం పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ రక్షణకు కరాటే దోహదం

**కరాటే మాస్టర్ వెంకటయ్య**



**కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 1):** ఆత్మరక్షణకు కరాటే ఎంతో దోహద పడుతుందని కరాటే మాస్టర్ వెంకటయ్య అన్నారు. కొడంగల్ మండలంలోని రావుల్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కరాటే మాస్టర్ మహేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్టుల్లో భవ్యశ్రీకి బ్రౌన్, బ్లాక్, ప్రణీత, అరుణలకు బ్రౌన్, సింధుకు బ్రౌన్, బ్లూ బెల్టులు అందించగా పోటిల్లో 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు తూముకుంట మున్సిపాలిటీ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ

**కమీషనర్ వెంకట గోపాల్....**



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (జూన్ 01):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం తూము కుంట మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణంలో ఉదయం 9 గంటలకు మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి సంధ్య చే జాతీయ పతాక ఆవిష్కరణ నిర్వహించడం జరుగుతుంది అని ఆదివారం ఓ ప్రకటనలో కమిషనర్ వెంకట గోపాల్ తెలిపారు. కావున మున్సిపాలిటీ పరిధిలోని మాజీ ప్రజా ప్రతినిధులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, పట్టణ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు, యువజన సంఘాల సభ్యులు అందరూ సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# మీర్ పేట్ కార్పొరేషన్ కమిషనర్ తో పాటు టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ కాలనీల్లో పర్యటన





బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 01):మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని కాలనీల అభివృద్ధి కార్యక్రమాల పై రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా, ఎంఎంసీ కమిషనర్ జ్ఞానేశ్వర్ తో కలిసి పర్యటించారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో వివిధ కాలనీల అధ్యక్షులు తమ కాలనీలలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలపై గతంలో వినతి పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర టి యు ఎఫ్ ఐ డి సి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి కి అందజేశారు. వారికి ఇచ్చిన హామీ మేరకు ఆదివారం నాడు పలు కాలనీల ప్రెసిడెంట్లను తో కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గౌతమ్ నగర్, ఆదిత్య నగర్, టి ఆర్ ఆర్ టౌన్షిప్, సాయి నగర్, ఎన్ బి ఆర్ కాలనీ, లలిత నగర్,విజయ్ హోమ్స్, రాఘవేంద్ర నగర్, ఎక్కడెక్కడ సిసి రోడ్లు అవసరం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఎక్కడ అవసరం ఉంది అనే వాటిని ఇంజనీరింగ్ విభాగం కమిషనర్ తో కలిసి పర్యవేక్షణలో తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, మీర్ పేట్ మాజీ ఎంపీటీసీలు దశరథ, మాజీ సర్పంచ్ పాండు గౌడ్, వెంకటేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు తీగల సాయినాథ్ రెడ్డి, చల్లా కవిత బాల్ రెడ్డి, బాలమణి, రాఘవేంద్ర కాలనీ ఫేస్ వన్ వెంకటరెడ్డి, రాఘవేంద్ర కాలనీ వైస్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి, రాఘవేంద్ర కాలనీ ఫేస్ టు బాలరాజు , న్యూ గాయత్రి నగర్ ప్రెసిడెంట్ సాంబశివరావు , సెక్రెటరీ ప్రభాకర్ రావు , కుమారు రాజేశ్వరరావు, శ్రీధర్ కాలనీ ప్రెసిడెంట్ లింగారెడ్డి, మల్లారెడ్డి, దేవి గాయత్రి నగర్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి , సురేందర్ , మురళీధర్ , కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కూలిన ఎక్సైజ్ కార్యాలయం పైకప్పు : కానిస్టేబుల్‌కు గాయాలు






షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 01): ఆబ్కారీ శాఖ ప్రాంతీయ కార్యాలయం పైకప్పు కూలడంతో అక్కడే ఉన్న కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం షాద్‌న గర్ పట్టణంలోని కాలం చెల్లిన ఎక్సైజ్ కార్యాలయ భవన పైకప్పు కొంతమేర ఒక్కసారిగా ఊడి పడింది. ఆ సమయంలో కార్యాలయంలో ఉన్న కానిస్టేబుల్ విజయ్‌పై పూకప్పు పడటంతో అతనికి తీవ్రగా యాలయ్యాయి. ఇది గమనించిన మిగతా సిబ్బంది వెంటనే అతన్ని మెరుగౌన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. ఎక్సైజ్‌శాఖ కార్యాలయ భవన నిర్మాణం చేసి సంవత్సరాలు గడిచిపోయిందని, సరైన మరమ్మత్తులు లేక ఎప్పుడు ఏ ప్రమాదం చోటుచేసుకుంటుందోనని ఆందోళన చెందుతున్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన షర్ఫుద్దీన్ హమేద్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 01):జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ మేరకు ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరైన లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నియోజకవర్గ పరిధిలోని నిరుపేదలు అనారోగ్యానికి గురైతే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో మంజూరు చేసుకున్న వ్యక్తికి 60 శాతం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారన్నారు, కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అనారోగ్యానికి గురైన వ్యక్తికి మంజూరు చేసుకున్న చెక్కులలో 10 శాతం కూడా సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అందడం లేదని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉండి పేదలకు అన్ని పథకాలు అందించారన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టడమే తప్ప ఏ ఒక్క పథకం సరైన రీతిలో అందించడం లేదని, దీంతో ప్రజలు మరల కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆరిఫ్ అలీ, కరీం భాయ్, మక్దూమ్ పటేల్, సలీం, మేరాజ్ ఖాన్, బర్కత్ అలీ, షేక్ మొహమ్మద్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బైకు ఢీకొని ఒకరి మృతి మరొకరికి గాయాలు



ఆమనగల్లు, (జూన్ 01) : ఆమనగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు గాయపడ్డారని ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణ సమీపంలో ముర్తుజపల్లి గేట్ వద్ద ట్రాక్టర్ బైక్ ఢీకొని, రోడ్డు ప్రమాదం సంభవించింది ఈ ప్రమాదంలో రాయకుంట కృష్ణయ్య, రోట్టే శేఖర్, ఇద్దరు కలసి హైదరాబాద్ నుండి పెద్దకొత్తపల్లి గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ముర్తుజపల్లి గేట్ వద్ద, ట్రాక్టర్ డ్రైవరు ట్రాక్టర్‌ను అతివేగంగా ,అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడిపి, ముర్తుజపల్లి గ్రామం వైపు మలుపుతుండగా, ముందుగా బైక్‌ను ఢీకొట్టి, ట్రాలీ మృతుడిపైకి దూసుకెళ్లింది. దీంతో మృతుడు అక్కడికక్కడే మృతిచెందాడు. మరో వ్యక్తి శేఖర్ కు గాయాలు కాగా. ఈ మేరకు బాధితుల బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వెంకటేష్ వివరించారు.

# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూన్1) : ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు మల్గారి వైభవ్‌రెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఇబ్రహీంపల్లి వార్డులో మల్లిఖార్జునస్వామి కళ్యాణమహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు భాగవంతుని స్మరించుకోవాలన్నారు. ఆధ్యాత్మికచింతనతో మనస్సుకు ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, నాయకులు మహేందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, జగన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూన్ 01): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.ఆదివారం మండలంలోని పులిమామిడిలో ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణానికి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ముగ్గులు ప్రారంభించారు. ఈసందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మునుగాల రమేష్, బుక్క పాండురంగారెడ్డి, బుక్క మహేందర్‌రెడ్డి,పాపగల్ల రవీందర్, పాపగల్ల మహేష్, రవి, సామెల్, ఇందిరమ్మ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ సమ్మేళం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 01): మాడ్గుల మండల కేంద్రం సమీపంలోని టిడిపి పట్టణ అధ్యక్షులు గౌర్రె శేఖర్ వ్యవసాయ క్షేత్రం వద్ద ఆదివారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్య, ఉద్యోగ, వ్యాపార నిమిత్తం హైద్రాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాలో స్థిరపడ్డ మున్నూరు కాపు సంఘం నాయకులు, వారి కుటుంబీకులు మండల కేంద్రానికి చేరుకొని ఉదయం నుండి సాయంత్రం వరకు ఆట పాటలతో ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులు గౌర్రె శేఖర్ మాట్లాడుతూ అనునిత్యం కుటుంబ, ఉద్యోగ, వ్యాపార ఒత్తిళ్ళతో సతమతమవుతున్న మున్నూరు కాపులందరిని ఒక్కచోటకు చేర్చి వారి ఆనందంలో భాగస్థులమైనందుకు సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సింగం రాజు, మున్నూరు కాపు సంఘం నాయకులు పెద్ది సాయన్న, సింగం, సుధాకర్,,మధుకర్, లక్ష్మయ్య, కృష్ణయ్య వారి కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్ వద్ద తెలంగాణ అవతరణ దినోత్సవ

# వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

- జూన్ 2న చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి జాతీయ పతాకావిష్కరణ
- కీసర చౌరస్తాలో అమరవీరులకు ఘన నివాళి




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్1):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. జూన్ 2న ఉదయం 9 గంటలకు కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించనున్నారు. ఇంతకుముందు ఉదయం 8.10 గంటలకు కీసర చౌరస్తాలోని తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించి, అనంతరం కలెక్టరేట్‌కు చేరుకుని జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు.

వేదిక, భద్రత, వీఐపీల కూర్చొనే ఏర్పాట్లు, మీడియా ప్రతినిధుల వసతులకూ జిల్లా యంత్రాంగం సన్నద్ధమవుతోంది. సమావేశ స్థలాన్ని శుభ్రంగా సిద్ధం చేయడం, బ్యారికేడ్లు ఏర్పాటు చేయడం, ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా చూడడం వంటి చర్యలు తీసుకుంటున్నారు.అవతరణ వేడుకలను గౌరవప్రదంగా, ప్రజల సందోహానికి అనుగుణంగా నిర్వహించేందుకు కలెక్టరేట్‌లో విస్తృత ఏర్పాట్లు కొనసాగుతున్నాయని జిల్లా అధికార వర్గాలు తెలిపాయి.అవతరణ దినోత్సవ వేడుకలకు కలెక్టరేట్ సిద్ధం..


పతాకా విష్కరణ చేయనున్న చీఫ్ విప్ డా.పి. మహేందర్ రెడ్డి



## బాల్య మిత్రుని కుటుంబానికి

# ఆర్థిక సహాయం అందచేత


బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న బాల్యమిత్రులు

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (జూన్ 01):**
బాల్యమిత్రుడు మృతి చెందాడు అని తోటి మిత్రులు ఆర్థిక సహాయం అందజేసి తమ ఔరుధ్యాన్ని చాటుకు న్నారు. తూము కుంట మున్సిపాలిటీ శామీర్ పేట జిల్లా పరిషత్ పాఠశాల లో 1999-20 సంవత్సరంలో చదువుకున్న వంగ మహిపాల్ రెడ్డి ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు ఆదివారం రూ.70వేలు బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. మును ముందు ఏ అవసరమన్నా మేమందరం ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

## నేడు ఉదయం జాతీయ పతాకం ఆవిష్కరణ

★బి ఎం సి కమిషనర్ తో పాటు ప్రత్యేక అధికారి పి. శ్రీనివాస్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 01):తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల రెండవ తేదీ సోమవారం ఉదయం8.45 నిమిషాలకు ప్రత్యేక అధికారి పి. శ్రీనివాసరెడ్డి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకం ఆవిష్కరించబడును అని పేర్కొన్నారు. తదుపరి 100 రోజుల కార్యక్రమం పై అవగాహన మున్సిపల్ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. కావున ఇట్టి కార్యక్రమానికి మాజీ ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు పుర ప్రజలు కాలనీ సంఘాల నాయకులు ఎన్జీవో సంఘాల సభ్యులు పాత్రికేయులు పాల్గొనాలని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పి.సరస్వతి కోరారు.

# విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగపరుచుకోవాలి

### జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్0 1): చేతి వృత్తిదారులు, కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకాన్ని అర్హులైన చేతి వృత్తిదారులు కార్మికులు సద్వినియోగపరుచుకోవాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. ఆమనగల్లు మండలం, మున్సిపాలిటీలోని వడ్డేర కులస్తులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా విశ్వకర్మ యోజన పథకం క్రింద 12 మంది లబ్ధిదారులకు మంజూరైన పనిముట్ల కిట్లను ఆదివారం ఆచారి పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనివాస్, నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి పార్టీ కౌన్సిల్ మెంబర్ చెక్కల లక్ష్మణ్, కల్వకుర్తి అసెంబ్లీ బీజేపీ పార్టీ కో కన్వీనర్ నరసింహా, మాజీ కౌన్సిలర్ కృష్ణ యాదవ్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, కల్వకుర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, ఆమనగల్ మండల



బిజేవైఎం అధ్యక్షుడు శ్రీనివాస్, గిరిజన యువ నాయకుడు నరేందర్ రాథోడ్, ఎర్రవోలు మహేష్, భగవాన్ రెడ్డీ, శేఖర్, సీతారాం నాయక్, జంగయ్య, మల్లేష్, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాతృదేవోభవ అనాధాశ్రమంలో అనాధ మృతి



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 01):ఏడాది క్రితం ఆర్టీసీ క్రాస్ రోడ్డు ప్రాంతంలో మతిస్థిమితం కోల్పోయి నిస్సహాయంగా రోడ్డుపైన పడుకుని ఉన్న శంకర్ కు మాతృదేవోభవ అనాధాశ్రమంలో ఆశ్రయము కల్పించడం జరిగిందని, ఆశ్రమ నిర్వాహకులు గట్టు గిరి తెలిపారు. ఆదివారం రాత్రి ఆరోగ్యం క్షిణించి ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో శంకర్ మృతి చెందారు. అతనికి సంబంధించిన కుటుంబీకులు ఎవరు లేకపోవడంతో ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి సాంప్రదాయ బద్దంగా సొంత కొడుకులా తలకొరివి పెట్టి దహన సంస్కారాలు నిర్వహించారు. ఇట్టి అనాథ దహన సంస్కారాలకు పూర్తి ఖర్చు నాదర్గుల్ మాజీ కార్పొరేటర్ శ్రీధర్ రెడ్డి అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... ఈ రోజులలో సొంత తల్లిదండ్రులనే పట్టించుకోని పరిస్థితుల్లో ఎవరూ లేని అనాథలకు అన్నీ తానై కంటికి రెప్పలా చూసుకుంటున్న గట్టుగిరిని అభినందించారు. అనాథలకు ఎంతో గొప్ప సేవా కార్యక్రమాలు అందిస్తున్న గట్టు గిరిని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నాదర్గుల్ మాతృదేవోభవ అనాథలు, ప్రజలు పలువురు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లేడు- చౌదరి గూడెం మండల పరిధిలోని గ్రామాలలో పండుగ వెలుగులు నింపుతున్న ఇందిరమ్మ ఇళ్ల పడ్మారంలోశంకుస్థాపనలు



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:2): మండల పరిధిలోని అన్ని గ్రామాల లో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపనలు జోరందుకున్నాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలివెంద్రాం పల్లి రాజు ఆధ్వర్యములో జరగుతుంది. షాద్ నగర్ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు రాజు ఇందిరమ్మ ఇళ్లనిర్మాణాలకు భూమి పూజ లు చేస్తున్నారు. రాజు మాట్లాడుతూ మన ఎమ్మెల్యే శంకర్ ఆదేశాల మేరకు ఆయా గ్రామాల లో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపనలు జోరందుకున్నాయి అని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అ నాడు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ. ప్రతి పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇంకా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, గృహ జో తి పథకం కింద 200. యూనిట్ల విద్యుత్ ను ఇస్తున్నామని. రైతన్నలకు సన్న వడ్ల కు గిట్టు బాటు ధర తో పాటు ప్రతి కింటకూ 500. రూపాయల బోనస్ గా ఇస్తున్నామని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన మహిళలందరూ తొందరలోనే ఇళ్లు నిర్మాణాలు పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మి సుధ నర్సింలు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ భాస్కర్, రామకృష్ణ, రాష్ట్ర ఎస్ సి సెల్ జాయింట్ కన్వీనర్ ఎర్రగడ్డ అశోక్, గ్రామ అధ్యక్షుడు నవీన్ గౌడ్, వెంకటేశ్ యాదవ్, దనగల్ల చందు, చెన్నిగారి వెంకటేష్, మోహన్, వెంకటేశ్, శాబాథ్ ఆనంద్, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు అడ్డు కట్ట పడేనా..?

- పోలీసుల అండతో యథేచ్ఛగా అక్రమ ఇసుక దందా..!
- సీఎం ఇలాఖాలో భారీ ముడుపులతో అక్రమ ఇసుక రవాణాకు తెరలేపిన పోలీస్ యంత్రాంగం..!
- వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కుతున్న అధికారులు..!
- ఆదివారం సెలవు దినాన్ని అదునుగా భావించి పట్టపగలు యథేచ్ఛగా అక్రమ ఇసుక దందా
- రెవిన్యూ అధికారులు సీజ్ చేసిన డంపులతో, కొత్తగా వాగు నుంచి తెచ్చి డంపులు.. చుట్టుపక్కల గ్రామాలకు, భారీగా అక్రమ ఇసుక తరలించిన దుప్ చర్ల ఇసుక మాఫియా


వాగులో నుండి ఇసుక తరలిస్తూ ట్రాక్టర్


వాగులోకి ఇసుక నింపడానికి వెళుతున్న ట్రాక్టర్

**బొంరాస్ పేట్, మేజర్ న్యూస్ (జూన్ 1):** కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. ప్రభుత్వపరంగా చేపడుతున్న పలు అభివృద్ధి పనుల పేరుతో ఇసుకను తరలిస్తున్న వ్యాపారులు దాన్ని పక్కదారి పట్టించి పెద్ద మొత్తంలో ప్రైవేటులో అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇసుక తవ్వకాలకు ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి పగలు తేడా లేకుండా, సెలవు దినాల్లో సైతం ట్రాక్టర్ ల ద్వారా తరలిస్తున్నారు. ఫిర్యాదులు అందిన సందర్భంలో తప్ప మిగిలిన సమయాల్లో అధికారులు ఇసుక అక్రమ రవాణా పై దృష్టి సారించడం లేదనే విమర్శలు ఉన్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అక్రమ ఇసుకను అరికట్టాలని పలుమార్లు రాష్ట్రస్థాయిలో రివ్యూ సమావేశాలు నిర్వహించి అధికారులకు ఆదేశాలు జారీచేసినా...సీఎం ఆదేశాలు బేఖాతార్ చేస్తూ.. సీఎం సొంత ఇలాఖాలోని స్థానిక పోలీసులు చట్టాన్ని కాపాడాల్సిన వారే చట్టం చేతిలో ఉందని కాసులకు కక్కుర్తి పడి వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారు. అక్రమ ఇసుక వ్యాపారులతో చేతులు కలిపి మూడు పువ్వులు ఆరుకాయలుగా ఆదాయమే ధ్యేయంగా పోలీసు వ్యవస్థకే మచ్చ తెచ్చేలా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. బొంరాస్పేట్ మండల పరిధిలోని దుప్ చర్ల గ్రామంలో ఆదివారం అధికారులకు సెలవు దినం...ఇదే అదునుగా భావించి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక మాఫియా మహంతిపూర్ చెక్ డ్యాం పరిసర ప్రాంతంలోని వాగు నుంచి యథెచ్చగా ఉదయం 9 నుంచి రాత్రి 8 గంటల వరకు 12 ట్రాక్టర్ల తో అక్రమంగా ఇసుక రవాణా చేశారు. శనివారం స్థానిక రెవెన్యూ యంత్రాంగం సీజ్ చేసిన ఇసుక డంపులతో పాటు వాగు నుంచి భారీగా ఇసుక తరలించి ఈ డంపులలో మధ్యాహ్నం 12 గంటల వరకు డంపు చేశారు. అనంతరం తంగళ్ల గడ్డ చుట్టు పక్కల భారీగా ఇసుక డంపులు నిల్వ చేశారు. అనంతరం చుట్టు పక్కల గ్రామాలు ముద్దాయి పేట్, టేకుల గడ్డ తండా, బురాన్పూర్, గట్టేగాని తండా, చెరువు ముందలి తండా,



పలుగు మీది తండా తదితర గ్రామాలకు భారీగా అక్రమ ఇసుక సరఫరా చేశారు. పట్టపగలే ఇంత తతంగం నడుస్తున్నా... అధికార యంత్రాంగం కనీసం కనిపించకపోవడంతో పలు గ్రామాల ప్రజలు, ప్రజా సంఘాలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ ఇసుక పై స్థానిక తహసీల్దార్ పద్మావతిని పత్రికా విలేకరులు వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు. అనంతరం పోలీసులకు స్థానిక ఆర్ఐ సమాచారం ఇచ్చి అక్రమ ఇసుక వాహనాలను ఆపాలని స్థానిక ఎస్సైని కోరగా ఎలాంటి ప్రయోజనం లేకుండా రాత్రి 8 గంటల వరకు యథెచ్చేగా ఇసుక రవాణా కొనసాగింది. ఇంత జరుగుతున్నా...జిల్లా అధికారులు సైతం అటు కన్నెత్తి చూడకపోవడంతో ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. అక్రమ ఇసుక రవాణపై జిల్లా పోలీసు ఉన్నతాధికారుల చర్యలు ఎలా ఉంటాయో వేచి చూడాల్సిందే.


వాగు నుచి ఇసుక ట్రాక్టర్లతో తరలించి, సీజ్ చేసిన ఇసుక డంపులో, గుమ్మరిస్తున్న ట్రాక్టర్లు

## బీజేఎంసీ బీజాపూర్ హైవేపై కుంగిన రోడ్డు

- అధికారులకు తెలిపినా పట్టించుకోని వైనం
- అధికారుల తీరుపై మండిపడ్డ టింకురెడ్డి



గండిపేట్, మేజర్న్యూస్ (జూన్ 01): ప్రమాదాలు జరిగితే తప్ప రోడ్డును సరి చేయరా అంటూ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు షాపురం టింకురెడ్డి మండిపడ్డారు. కార్పోరేషన్ పరిధిలోని బీజాపూర్ హైవేకు ఆనుకొని ఉన్న ఎర్రకుంట జాతీయ రహదారి కృంగిపోయి ప్రమాదంగా మారిందన్నారు. ఈ రోడ్డు మార్గంలో ప్రతి రోజు వేలాది వాహనాలు తరలి వెళ్తుంటాయన్నా రు. అనుకోకుండా ఏదైనా భారీ వాహనం ఈ రోడ్డు చివరలో వచ్చినప్పుడు పెను ప్రమాదం జరిగే అవకాశం ఉందని టింకురెడ్డి తెలిపారు. ఈ విషయాన్ని ఆర్ అండ్ బీ అధికారుల దృష్టికి కార్పోరేషన్ అధికారులు డీఈలు తీసుకెళ్లినా కనీసం స్పందించడం లేదన్నారు. ఈ మేరకు అధికారులపై టింకురెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవికి దరకాస్తు చేసుకున్న మాజీ ఎంపిపి


ఎమ్మెల్యే కసిరెడ్డికి దరకాస్తు అందజేస్తున్న మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య

మాడ్గుల, మేజర్న్యూస్ (జూన్ 01): మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవికి మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య దరకాస్తు చేసుకున్నట్లు రేవంత్మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్ తెలిపారు. ఈమేరకు ఆదివారం డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు కాసాని గోపాల్రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటి ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు, సుద్ధపల్లి మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మా, అన్నెబోయిన్పల్లి మాజీ సర్పంచ్ ఆమనగంటి రాంరెడ్డి, అవురుపల్లి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ ఓబిసిసెల్ నియోజకవర్గ అధ్యక్షులు గౌని నారాయణగౌడ్ తదితరులతో కలిసి మాజీ ఎంపిపి తన దరకాస్తును కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి అందజేసినట్లు భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నట్లు ఆయన వివరించారు.

# నకిలీ విత్తనాల ముఠా పట్టివేత..!

- 300 కిలోల విత్తనాలు స్వాదీనం


నకిలీ పత్తి విత్తనాలు విక్రయాలకు పాల్పడుతున్న వారిని పట్టుకున్న అదికారులు

షాద్నగర్, మేజర్న్యూస్ (జూన్ 01) : న కిలీ పత్తి విత్తానాలు విక్రయించడానికి ప్రయత్నిస్తున్న ముఠాను గుర్తించి అధికారులు పట్టుకున్న ఘటన ఆదివారం షాద్నగర్ పట్టణంలో చోటుచే సుకుంది. వివరాలిలా ఉన్నాయి.. పల్నాడు జిల్లా అమరావతి మండలం లింగాపురం గ్రామానికి చెందిన విత్తనాల వ్యాపారి సరిపూడి వీర వసంతరావు అలియాస్ వీరయ్య, ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు గ్రామానికి చెందిన జంపాని నాగేశ్వరరావు ఇద్దరికి పరిచయం ఉంది. కాగా జంపాని నాగేశ్వరరావు వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో నివాసం ఉంటూ ద్యాచెర్ల గ్రామంలో కొంత పొలాన్ని లీజు తీసుకుని నిషేదిత పత్తి విత్తనాలను సాగు చేసుకుంటూ ఉంటాడు. తన చుట్టుపక్కల ఉన్న రైతులకు నకిలీ పత్తి విత్తనాలను అంటగట్టే క్రమంలో నాగేశ్వరరావు తన కు పరిచయస్తుడైన వీరవ సంతరావుకు సమాచారం ఇచ్చాడు. ఇందులో బాగంగానే 300 కిలోల నకిలీ పత్తి విత్తనాలను వసంతరావు ఏపి 03 బిఎల్ 5204 నెంబరు గల వాహనంలో తరలిస్తూ షాద్నగర్ సమీపంలో పరిగి రోడ్డులో రైతులకు విక్రయించాలనుకున్నాడు. విషయాన్ని పసిగట్టిన ఎస్వోటి, వ్యవసాయ శాఖ అధికారులు రు.7 లక్షల 50 వేల విలువైన 300 కిలోల నకిలీ పత్తి విత్తనాలను స్వాదీనం చేసుకున్నారు. నకిలీ పత్తి విక్రయాలకు పాల్పడుతున్న వీర వసంతరావుతో పాటుగా నాగేశ్వరరావు, వికారాబాద్ జిల్లా ఐనాపూరం గ్రామానికి చెందిన గంగారపు పాండు, నెమలీక రవి, వికారాబాద్ జిల్లా ద్యాచారం గ్రామానికి చెందిన టెక్నో సీడ్స్ కంపనీ సేల్స్ ఎక్సిక్యూటివ్ చాకలి రాములుని ఎస్వోటి పోలీసులు అదుపులోనికి తీసుకుని స్థానిక పోలీసులకు అప్పగించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**20 సంవత్సరాల తరువాత ఆప్యాయంగా కలిసిన టెన్త్ బ్యాచ్**



**పూడూర్ మేజర్ న్యూస్ (జూన్ 01):** పూడూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 2003 2004 పదవ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. 20 సంవత్సరాల తర్వాత విద్యార్థులు అందరూ ఒక్కచోటన చేరుకొని ఎంతో ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఉపాధ్యాయులను ఎంతో మర్యాదపూర్వకంగా పూలతో ఘనంగా స్వాగతం పలికారు అందరు ఇలాగే ప్రతి సంవత్సరం ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవాలని విద్యార్థులు నిర్ణయించారు. రిటైర్డ్ ఎంఈఓ వెంకట్ రెడ్డి, ఎంఈఓ కిషన్, ఫిజికల్ డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి, శివయ్య, ఉపాధ్యాయులు వక్త వీరకాంతం, ఉపాధ్యాయులు నరహరి,, వెంకట్ రెడ్డి, లక్ష్మీనరసమ్మ, నలిని, సొసైటీ మాజీ చైర్మన్ పి నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ జాబ్ ఇప్పిస్తానంటూ మోసగించిన నిందితుడిని అరెస్టు చేసిన నార్త్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో కంటోన్మేంట్ బోర్డులో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ జాబ్ ఇప్పిస్తానంటూ అమాయకులనుంచి అందినంత డబ్బులు దండుకుని నిండా మోసగించిన ఓ నిందితుడిని కమీషనర్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్,నార్త్‌జోన్ పోలీసులు పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్. సుధీంద్ర తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....బోయిన్‌పల్లికి చెందిన కొల్లాపురం శ్రవణ్‌కుమార్ (36), కంటోన్మేంట్ బోర్డులో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పోస్టు ఇప్పిస్తానంటూ అమాయకులనుంచి అందినంత డబ్బులు దండుకుని,వారికి జాబ్ ఇప్పించలేదు. దీంతో బాధితులు నిందితుడిని జాబ్‌కోసం ఫోన్ కాల్ చేయగా, ఏమాత్రం సమాధానం ఇవ్వకపోవడం, బాధితులనే బెదిరింపులకు గురిచేయడంతో, తాము ఈ నిందితుడి చేతిలో నిండా మోసపోయామని గ్రహించి,చివరికి తమ పోలీసులను ఆశ్రయించడం జరిగిందని డి. సి.పి. తెలిపారు. కేసు నమోదు చేసుకున్న తమ పోలీసులు తప్పించుకుని తిరుగుతున్న నిందితుడికోసం గాలిస్తుండగా, తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పోలీసులతోకల్సి తమ పోలీసులు చాకచక్యంగా వ్యవహారించి, నిందితుడిని పట్టుకుని,అతనివద్దనుంచి ఓ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇతనిమీద పలు పోలీస్ స్టేషన్లలో ఆరు క్రిమినల్ కేసులకూడ నమోదు అయినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ పి. రాఘవేందర్,తిరుమలగిరి ఇన్‌స్పెక్టర్ జి. నాగరాజు,నార్త్ జోన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 29వ డివిజన్ వెంకటాద్రి నివాస్‌లో పతాకావిష్కరణ



బాలాపూర్ మేజర్ న్యూస్ (జూన్ 01): మహేశ్వరం నియోజ కవర్గం లోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 29వ డివిజన్ వెంకటాద్రి నివాస్ కాలనీలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బడంగ్ పేట్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరణకు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు.

## కార్వాన్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకల కార్యక్రమం





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జూన్,21వ తేదిని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో దశాబ్ది ఉత్సవాన్ని పురస్కరించుకుని,కార్వాన్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా.సి. నర్మద,డా. ఈ. లక్ష్మిదేవిల సంయుక్త ఆధ్వర్యంలో విబిడ కమ్యూనిటీహాల్‌లో మే,24వ తేదినుంచి జూన్,21వ తేదివరకు యోగా తరగతులను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా యోగా తరగతులకు విచ్చేసిన స్థానికులకు ప్రత్యేకంగా యోగాసనాలవల్ల కలిగే లాభాలు,సంపూర్ణ ఆరోగ్యం చేకూర్చే విషయంపై ప్రత్యేకంగా అవగాహన కలిగిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. జూన్,3వ తేదిన ప్రత్యేకంగా యోగా వాక్‌నుకూడ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు,యోగా తరగతులకు స్థానికులనుంచి విశేష స్పందన వస్తుందన్నారు. ఈ సందర్భంగా యోగా తరగతులను యోగా శిక్షకులు వీరన్న,దుర్గాలక్ష్మిలు ప్రత్యేకంగా యోగసనాలు,ప్రాణాయామం,ధ్యానం గురించి స్థానికులకు వివరించి,తగిన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. ఉమాదేవి,మెడికల్ ఆఫీసర్ కార్వాన్ యు.హెచ్.పి. డా. శ్రీకాంత్,ఫార్మసిస్ట్ బి.వీణారాణి,సిబ్బంది జహుర్,మహేష్ ,ఆశా వర్కర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బక్కాని సాయికుమార్‌ని ఆశీర్వదించిన హరీష్ రావు

గండిపేట్ మేజర్ న్యూస్( జూన్ 01) వట్టి నాగులపల్లి బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు బక్కాని సాయికుమార్ జన్మదిన సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు శుభాకాంక్షలు తెలుపుతూ ఆశీర్వదించారు.



## నార్కొటిక్ డ్రగ్‌ను సరఫరా చేస్తున్న ఇద్దరు నిందితులను పట్టుకున్న నార్త్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మారెడ్‌పల్లి,గాంధీనగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో అక్రమంగా గంజాయిని సరఫరా చేస్తున్న ఇద్దరు నిందితులను కమీషనర్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్,నార్త్ జోన్ పోలీసులు ప్రత్యేకంగా స్థానిక పోలీసులతోకల్సి దాడులు నిర్వహించి,ఇద్దరు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి సుమారు 65వేల చొప్పున విలువైన గంజాయి,రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్.సుధీంద్ర తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....రిసాలాబజార్‌కు చెందిన బంధల్ గణపతి లఖన్ (28),రాణిగంజ్‌కు చెందిన జేరిపోతుల తేజా (25)లుకల్సి విలాసవంతమైన జీవితానికి అలవాటుపడి,సునాయాసంగా అధికంగా డబ్బులు సంపాదించేందుకు గంజాయిని అమ్మేందుకు తగిన ప్రణాళికను రచించారు. అందులో భాగంగా వీరిద్దరుకల్సి నాగాపూర్‌నుంచి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలుచేసి, నగరంలో తమకు తెలిసిన వారికి అధిక ధరకు గంజాయిని అమ్ముతున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయంగా తగిన సమాచారం లభించడంతో, మారెడ్‌పల్లి,గాంధీనగర్ పోలీసులతోకల్సి తమ పోలీసులు దాడులు నిర్వహించి, ఇద్దరిని అదుపులోకి వారివద్దనుంచి 65వేల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు,మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు,వారికోసం తీవ్రంగా గాలిస్తున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈదాడి కేసులో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ పి. రాఘవేందర్, మారెడ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ ఎన్. వేంకటేష్, గాంధీనగర్ ఇన్‌స్పెక్టర్ ఎన్. బోస్ కిరణ్,ఎస్.ఐ.లు సి. రాఘవేంద్రరెడ్డి,శ్రీనివాసులు,నార్త్‌జోన్ టీమ్ పోలీసులు పాల్గొన్నారు.

## నేడే తెలంగాణ హావిర్భవ దినోత్సవము

### అన్ని పార్టీల నాయకులు హాజరుకండి, ఎం పి డి ఓ

జిల్లేడు- చౌదరి గూడెం:( జూన్:2): చౌదరి గూడెం మండల కేంద్రము లోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నాడు జాతీయ జెండా ఆవిష్కరణ ఉంటుందని ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ కోరారు. మండల పరిధిలోని అన్ని రాజీయపార్టీల నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొనాలని ఆయన తెలిపారు

## ఫేక్ యూనివర్సిటీలపై చర్యలేవి?

ముషీరాబాద్, మేజర్ న్యూస్ :రాష్ట్రంలో అను మతులు లేకుండా నడుస్తున్న బీటెక్ నకిలీ యూనివర్సిటీలపై ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ బాగ్‌లింగంపల్లి ఎస్వీకేలో ప్రెస్‌మీట్‌నిర్వహించింది. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు, అశోక్‌రెడ్డి, లెనిన్, నాగేందర్,శ్రీమాన్,స్టాలిన్‌లు ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వేముల వీరేశం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆదివారం తన పుట్టినరోజు కావడంతో హిమాయత్ నగర్ , బాలాజీ భవన్ లో నెలకొని ఉన్న స్వామి వారి ఆశీస్సులను పొంది, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఎమ్మెల్యే మిత్రులు, సహచరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన మాజీ కౌన్సిలర్లు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 01):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ 18,19 వార్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్యను మాజీ కౌన్సిలర్లు కే లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్ పరిష్కరించారు. ఈ మేరకు ఆదివారం మున్సిపల్ అధికారుల సహకారంతో గల్ఫర్ మిషన్ ఏర్పాటుచేసి సిబ్బందితో డ్రైనేజీ మురుగు నీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో గత మూడు రోజుల క్రితం కురిసిన వర్షానికి శ్రీరామ కాలనీ ప్రధాన రహదారి, వీధులలో డ్రైనేజీ పైప్ లైన్ బ్లాక్ అయ్యి మురుగు నీరు రోడ్లపై పారడం జరిగిందన్నారు. దీంతో ప్రయాణికులు, పాదాచారులు ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకొని, డ్రైనేజీ సమస్య పరిష్కారానికి మున్సిపల్ సిబ్బందితో కృషి చేశామన్నారు. అలాగే రానున్న రోజులలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చేపట్టేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్ధ్య విభాగం సూపర్వైజర్ బి కుమార్, స్థానిక ప్రజలు మారుతి తదితరులు పాల్గొన్నారు.

